అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి, సెప్టెంబర్ 29 (అనంతప్రభ)
యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో దుబ్బల కరుణాకర్, భార్య పుష్పలత కుమారులు వినీత్ ,జస్విత్ వీరి కుటుంబము వారి చిన్న కుమారుడు జస్విత్ పుట్టినరోజు శుభ సందర్భంగా అగాపే ఆశ్రమంలోని వారికి మంచి విందు ఏర్పాటు చేసి వారి చేతుల మీదుగా ఆశ్రమంలోని నిరాశ్రయులందరికి అన్నదానం చేశారు. వారి కుమారుని పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో భోజనాలు వడ్డించినందుకు వారు కూడా ఎంతో సంతోషించారు. ఇందు నిమిత్తమై ఆశ్రమఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా చిన్న కుమారున్ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబానికి అభినందనలు తెలిపారు.

చదువుల తల్లిగా శ్రీ వాసవి మాత

యాడికి, సెప్టెంబర్ 29 (అనంతప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రులలో భాగంగా ఎనిమిదవ రోజు చదువుల తల్లి సరస్వతి దేవి అలంకరణలో ఉన్న శ్రీ వాసవి మాతను భక్తులు దర్శించుకున్నారు. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, గంగా పూజ, పంచామృతాభిషేకం, హోమాది కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మంగళ వాయిద్యాలతో బిందె కలశపు సేవను నెత్తిపై పెట్టుకుని శోభాయాత్రగా రామాలయం వరకు వెళ్లి అక్కడ పూజలు నిర్వహించి సరస్వతి దేవిని ఆహ్వానించి అమ్మవారి శాల వరకు తీసుకొని వచ్చి మహా మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చన మణిద్వీప వర్ణన పల్లకి సేవతో పాటు పది సంవత్సరాల లోపల బాలికలకు కన్యక పూజ నిర్వహించి ఇతిహాసాలోని కొన్ని ఘట్టాలలో నాటకాలు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలన్నీ యాడికి ఆర్యవైశ్య మహిళా సంఘం, యాడికి ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు

శ్రీ సరస్వతీ దేవి రూపంలో శ్రీ వజ్రాల సుంకులమ్మ తల్లి

యాడికి, సెప్టెంబర్ 29 (అనంతప్రభ)
యాడికి మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ వజ్రాల సుంకులమ్మ తల్లి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా సోమవారం 8వ రోజు చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవి రూపంలో వజ్రాల సుంకులమ్మ తల్లి భక్తులకు దర్శన భాగ్యం కల్పించింది. సోమవారం ఉదయం అర్చకులు గ్రామస్తులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు కుంకుమార్చన మొదలైన ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శిస్తే సకల శుభాలు కలుగుతాయని, ఈ రోజున విద్యాభ్యాసం చేయడం వల్ల పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లే అవకాశం ఉంటుందని భక్తుల విశ్వాసం. సరస్వతి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు

గిద్దలూరు నంద్యాల ఖాసీం మాస్టర్ కుమారుడు వలిమా కార్యక్రమానికి హాజరైన కోటేగంటి నబి రసూల్

తాడిపత్రి, సెప్టెంబర్ 29 (అనంతప్రభ)
ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం ఈరోజు మధ్యాహ్నం 12,30 నిమిషాలకు గిద్దలూరు పట్టణంలోని షాదీ ఖానా శ్రీమతి నంద్యాల కాసిం మాస్టారు కుమారుడి వలిమా. కార్యక్రమానికి విచ్చేసిన నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం గౌరవ అధ్యక్షులు సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోటేగంటి నబి రసూల్, సంఘం సెక్రెటరీ వన్నూరప్ప గారి హుస్సేన్ పీరా, అబ్దుల్ రజాక్ హాజీ మస్తాన్ వల్లి,మాబు, సిద్దు బాషా,నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు

లత్తవరంలో భూమి రి సర్వే గ్రామ మీటింగ్ సభ

ఉరవకొండ, సెప్టెంబర్ 29(అనంత ప్రభ)
లత్తవరం గ్రామంలో ఈరోజు భూమి రీ సర్వే గ్రామసభ మీటింగ్ మండల రెవెన్యూ అధికారి,ఎమ్మార్వో మహబూబ్ బాషా, గ్రామ మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప గారి ఆధ్వర్యంలో ఎం. ఎస్రత్నాకర్, ఆర్ ఐ రామకృష్ణ,వి ఆర్ ఓ షేక్షావలి, సర్వేయర్ పవన్ కుమార్, కూడిన రెవెన్యూ అధికారులు గ్రామ సచివాలయంలో మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలకు రీ సర్వే గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు,

కొత్తచెరువులో రెండు కోట్ల రూపాయలతో రోడ్డు వైన్డింగ్ పనులకు శ్రీకారం

పుట్టపర్తి, సెప్టెంబర్ 29 (అనంతప్రభ)
కొత్తచెరువు రోడ్లకు మహర్దశ మార్కెట్ యార్డ్ నుంచి సందీప్ థియేటర్ వరకు నాలుగు రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,
శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తచెరువు మండలంలో ప్రధాన రహదారి అయిన పుట్టపర్తి ధర్మవరం రోడ్డు రాకపోకులకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో ప్రజలు వాహనదారులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కొత్తచెరువు ప్రజలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, గారి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వంతో చర్చించి రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరి చేయించి తక్షణమే పనులు చేపట్టాలని టెంకాయ కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి రోడ్డు వైండింగ్ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్ రామకృష్ణ, రాష్ట్ర టిడిపి నాయకులు సాలగ్ గారి శ్రీనివాసులు, మహిళా నాయకురాలు మాధవి, భాగ్య, మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, కొత్తచెరువు చెరువు సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్, మరియు మండల నాయకులు కార్యకర్తలు మహిళలు అధికారులు పాల్గొన్నారు

చదువుల తల్లిగా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవార్లు

యాడికి, సెప్టెంబర్ 29 (అనంతప్రభ)
యాడికి మండలంలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం యాడికి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి, సంత మార్కెట్లో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి మరియు కొండమీద కొలువైన శ్రీ విజయాంబికా పార్వతి దేవి అమ్మవార్లు దసరా శరన్నవరాత్రుల్లో ఎనిమిదవ రోజు చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతి ఆలయంలోనూ వేకువ జాముననే అర్చకులు ఆలయ కమిటీ మరియు భక్తుల ఆధ్వర్యంలో అమ్మవార్లకు వివిధ పుష్పాలతో పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి హోమాలు ప్రత్యేక అభిషేకాలు కుంకుమార్చనలు మొదలైన పూజలను నిర్వహించారు. నవరాత్రుల్లో ఎనిమిదవ రోజు సరస్వతి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చదువుల తల్లి సరస్వతి దేవి వాహనంగా హంస, హంస జ్ఞానానికి చిహ్నం, సరస్వతి దేవిని జ్ఞానానికి విద్యకు కళలకు ఆదిదేవతగా భావిస్తారు, సరస్వతి దేవి అలంకరణలో ఉన్న అమ్మవార్లను ఆరాధించడం వల్ల బుద్ధి వికాసం విద్యా లాభం కలుగుతాయని భక్తుల విశ్వాసం. చదువుల తల్లిగా కొలువు దీరిన అమ్మవార్లను దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజాది కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీల వారి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు

పి.నారాయణపురంలో స్వస్థ నారీ - శక్తి పరవార్ కార్యక్రమం విజయవంతం

కూడేరు, సెప్టెంబర్ 29 (అనంతప్రభ)
కూడేరు మండల పరిధిలోని పి.నారాయణపురం గ్రామపంచాయతీలో స్వస్థ నారీ%-%శక్తి పరవార్ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పిస్తూ, మందుల పంపిణీ, పోషకాహార ప్రాధాన్యం, వ్యాధి నివారణ చర్యలపై వైద్య సిబ్బంది సూచనలు చేశారు.
గ్రామ సర్పంచ్ కుమ్మటి హనుమంతరెడ్డి మాట్లాడుతూ, "మహిళల ఆరోగ్యం సక్రమంగా ఉంటే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుంది. ఇలాంటి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు గ్రామస్థాయిలో మరింత బలోపేతం కావాలని మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొంతున్నదని మహిళల ఆరోగ్యం పైనే కుటుంబ మరియు సమాజ ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని అందుకే ప్రభుత్వం మహిళల ఆరోగ్యం కోసం పెద్ద పీట వేసిందని ఈలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందించ దగినదని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
ప్రజల కోసం చేస్తున్న సేవలను వివరించారు. పోషకాహార ఆవశ్యకత గురించి రక్తహీనత నివారణ గురించి క్యాన్సర్ పరీక్షల ఆవశ్యకత గురించి తగు సూచనలు చేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు పోషకాహార సేవలను చిన్నపిల్లలు గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

అనారోగ్యంతో బాధపడుతున్న రామాంజనేయులు పరామర్శించిన జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

కూడేరు సెప్టెంబర్ 29 (అనంతప్రభ)
కూడేరు మండల పరిధిలోని భారతీయ జనతా పార్టీ నాయకుడు అంతరంగ గ్రామానికి చెందిన కురుబ రామాంజనేయులు భూమి సమస్యలపై మండల రెవెన్యూ అధికారులు ఇంతవరకు ఆయన భూమి సమస్యను పరిష్కరించకపోవడంతో అనారోగ్యానికి గురి అయ్యాడని తెలుసుకున్న, అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు సోమవారం అంతర గంగా గ్రామానికి వెళ్లి బిజెపి నాయకుడు రామాంజనేయులు ఆయన ఆరోగ్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఆయన ఆరోగ్యం గురించి అతని భార్యని అడగ్గా,నా భర్తకు పక్షవాతం వచ్చిందని,మా పొలంసమస్య వల్ల, ఆయన బాధపడుతూటెన్షన్ పడుతూ ఈ విధంగా అనారోగ్యానికి గురి కావడం జరిగిందని రామాంజనేయులు భార్య ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది, నా భర్త అనారోగ్యానికి కారణం మండల తాసిల్దార్ రెవెన్యూ అధికారులు కారణం అని కన్నీరు మున్నీరుతో దుఃఖ దుఃఖంగా ఆరోపించారు. ఈ సమస్యపై స్పందించినబిజెపి జిల్లా అధ్యక్షులు,కొనకొండ్ల రాజేష్. కూడేరు మండల ఇన్చార్జి తాసిల్దార్ మహబూబ్బాషను ఫోన్ చేసి. సమస్య గురించి తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. తాసిల్దారుమాట్లాడుతూ రామాంజనేయులు భూమి రహదారి సమస్యను,మూడు రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్కు తెలియజేసినట్లు విలేకరులకు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కు బిజెపి జిల్లా అధ్యక్షులు. కొనకొండ్ల రాజేష్ తాసిల్దార్ తో మాట్లాడుతూ,మూడు రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే. సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయం ను ముట్టడిస్తామని.తాసిల్దార్ మహబూబ్ బాషా దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలియజేశారు. కోడేరు మండల వ్యాప్తంగా భూమి సమస్యలపై సామాన్య రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే చట్టపరమైన న్యాయబద్ధంగా అధికారులపై ఆందోళన కార్యక్రమాలు బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని అధికారులను హెచ్చరించారు. ఇవే కాకుండా. మండలంలో అనేక మంది ప్రజలుచిన్న సమస్యలకు రోజుల తరబడి ఆఫీసు చుట్టూతిరుగుతున్న.తాసిల్దారు పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు, ఎన్డీఏ కూటిమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న బిజెపి పార్టీ కూడా ఉందని ప్రజల సమస్యలపై భారతీయ జనతా పార్టీ మండల నాయకులు ప్రజల సమస్యలపై వస్తే ప్రజల సమస్యలను పరిష్కరించాలని మండల అన్ని ప్రభుత్వ శాఖ అధికారులకు ఆయన అధికారులు కోరారు. ఈ సమస్యలన్నిటి పైన త్వరలోనే. జిల్లా కలెక్టర్ ను కలిసి. ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్న ఇంచార్జ్ తహసిల్దార్ పైన చర్యలు తీసుకోవాలని కోరుతామని విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి నాగేంద్ర, కిసాన్ మోర్చా బిజెపి మలోబులు, బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ నాయక్, రాము, రవి తదితరులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

అంగన్వాడి కార్యకర్తలతో సెక్టార్ మీటింగ్

కూడేరు, సెప్టెంబర్ 29 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం నందు సూపర్వైజర్ సురేఖ సోమవారం రోజున పోషణ మాస కార్యక్రమం పై అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నందు ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించిన ధర్మవరపు బాలాజీ

ఆత్మకూరు, సెప్టెంబర్ 29 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం రాత్రి మండల ఇన్చార్జ్ ధర్మవరపు బాలాజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా సోమవారం రోజున వాసవి అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ వారు తెదేపా మండలం ఇంచార్జ్ బాలాజీ ని ఆశీర్వదించారు. ఆయన వెంట మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, హిందూపూర్ పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, మరియు తెదేపా నాయకులు ఆయన వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ నేడు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం

మడకశిర, సెప్టెంబర్ 29 (అనంతప్రభ)
మాజీ ముఖ్య మంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ సెప్టెంబర్ 30వ తేదీ అనగా నేడు ఉదయం9:00 గంటలకు హిందూపురం లో జిల్లా అధ్యక్షురాలు శ్రీ కె.వి ఉషశ్రీ చరణ్ గారి ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలకప్ప గారి ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో హిందూపురం లో ఉన్న డాఎఎ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం వద్ద ఉదయం 09.30 గంటలకు నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించడమైనది...బి
కావున ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ ఎస్సీ విభాగం తో పాటు అన్ని విభాగల సంబంధించిన సంబంధించిన నాయకులు ,కార్యకర్తలు మరియు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరుతున్నాం

అనంతపురం జిల్లాకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన గౌరవనీయులు శ్రీ ఓ. ఆనంద్

శింగనమల, సెప్టెంబర్ 29 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కలెక్టర్ ఉమ్మడి అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి మరియు ఇస్మాయిల్ ఆజాద్, మాజీ డేగల కృష్ణమూర్తిఎంపీపీ, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి కలెక్టర్ వారికి ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల యొక్క సమస్యల గురించి చర్చించడం జరిగింది.

స్విమ్మింగ్ పూల్ లో ఈతకు వెళ్లి ఇద్దరు యువకులు మృతి

మడకశిర, సెప్టెంబర్ 29 (అనంతప్రభ)
మడకశిర పట్టణంలోని అక్కంపల్లి గ్రామానికి సమీపంలో' ఉన్నటువంటి స్విమ్మింగ్ పూల్ లో కొంతమంది మహిళలు ఈతకు వెళ్లి అందులో ఇద్దరు యువకులు మృతి చెందినట్లు విశ్వాసనీయ సమాచారం.... పట్టణంలోని మారుతి నగర్ లో జరిగిన వివాహం కు హాజరై సోమవారం మధ్యాహ్నం ఈ యువకులు ఇద్దరు కర్ణాటక ప్రాంతం హాసన్ కు చెందిన (1) బాబాజన్ (35) (2) మనోహర్ భాష (28) ఇద్దరు యువకులు మృతి చెందారు.పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది

మడకశిర ఆంజనేయస్వామి దేవాలయ పాలకమండలి అధ్యక్షులుగా నరసనే గౌడ్ మరియు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

మడకశిర, సెప్టెంబర్ 29 (అనంతప్రభ)
మడకశిర మండలం భక్తరపల్లి లక్ష్మీనరసింహస్వామి జిల్లెడగుంట ఆంజనేయస్వామి దేవాలయ పాలకమండలి అధ్యక్షులుగా నరసనే గౌడ్ మరియు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎక్స్ ఎమ్మెల్సీ గుండమాల తిప్పేస్వామి గారు కుంచిటిగా సంఘం అధ్యక్షులు బి అనంతరాజు జెడ్పిటిసి రోళ్ళ. మరియు కుంచిటిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ గారు శ్రీనివాసమూర్తి గారు కమిటీ సభ్యులు రామాంజినప్ప గారు తదితరులు హాజరై పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు మరియు అర్చకులు సభ్యులు కలిసి ఆలయ గౌరవప్రదంగా ఎక్స్ ఎమ్మెల్సీ గుండు మాల తిప్పేస్వామి చేతుల మీదుగా బి అనంతరాజు కి సన్మాన కార్యక్రమం చేయడం జరిగినది కమిటీ అధ్యక్షులకు మరియు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన బి. అనంత రాజన్న